779) సాళంగనాట

ప॥ సీతా సమేత రామ శ్రీరామ । రాతి నాతి జేసిన శ్రీరామ రామ ॥

చ॥ ఆదిత్యకులమునందు నవతరించినరామ । కోదండభంజన రఘుకులరామ ।
ఆదరించి విశ్వామిత్రు యాగముగాచిన రామ । వేదవేదంతములలో వెలసిన రామ ॥

చ॥ బలిమి సుగ్రీవుని పాలినిధానమ రామ । యిల మునులకభయమిచ్చిన రామ ।
జలధి నమ్ము మొనను సాధించిన రామ । అలరు రావణదర్పహరణ రామ ॥

చ॥ లాలించి విభీషణుని లంకనేలించిన రామ । చాలి శరణాగత రక్షక రామ ।
మేలిమి శ్రీవేంకటాద్రి మీద వెలసిన రామ । తాలిమితో వెలయు ప్రతాపపు రామ ॥